


# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

సోమవారం 04-11-2024

4 పేజీలు




## మినీ వ్యాన్ వాహనాన్ని నడిపిన మంత్రి రామానాయుడు




పాలకొల్లు, నవంబర్ 3, మనం ప్రతినిధి: రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో ఆదివారం మినీ వ్యాన్ వాహనాన్ని నడిపారు. టిడ్కో గృహవాసులకు పాలకొల్లు పట్టణానికి ప్రయాణించేందుకు వీలుగా 8 లక్షల రూపాయలతో కొత్త మినీ వాహనాన్ని అయన సొంతంగా కొనుగోలు చేశారు. ఆ వాహనంలో ఉచితంగా టిడ్కో కాలనీ వాసులు ప్రయాణించేందుకు వీలుగా ఆదివారం వాహనాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా ముందుగా ఆయన ఆ వాహనాన్ని కొద్ది దూరం నడిపి చూపారు. పట్టణానికి వెళ్లేందుకు వీలుగా ఉచిత వాహనాన్ని ఏర్పాటు చేసినందుకు టిడ్కో కాలనీ ప్రజలు మంత్రి రామానాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు.

## షాక్ కొడుతున్న విద్యుత్ చార్జీలు బిల్లులు

### ఎనర్జీ చార్జీలు పేరుతో భారీ వడ్డనలు

### గగ్గోలు ఎత్తిపోతున్న వినియోగదారులు



పాలకొల్లు, నవంబర్ 3, మనం ప్రతినిధి: విద్యుత్ వినియోగదారులకు నవంబర్ నెల బిల్లు లు షాక్క్ కొడుతున్నాయి. ఎనర్జీ చార్జీలు పేరుతో భారీగా అసలు బిల్లు కు రెట్టింపు వడ్డను చేయడంతో వినియోగదారులు గగ్గోలు ఎత్తిపోతున్నారు. గత నెలలో వెయ్యి రూపాయల దాటని బిల్లులు ఈ నెలలో ఏకంగా 23 68 రూపాయలు బిల్లులు రావడంతో లబోదిబోమంటున్నారు. ఎనర్జీ చార్జీలు 1056 రూపాయలు, కస్టమర్ చార్జీలు 50 రూపాయలు, సర్ చార్జీలు 25 రూపాయలు, ఎఫ్ పి పిఎ చార్జీలు 110 రూపాయలు బిల్లులో వేసి పంపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు బిల్లు 1200 రూపాయలు అయినా ఇంత అధిక చార్జీలు దేనికని విమర్శిస్తున్నారు. కరెంట్ చార్జీలు తగ్గిస్తామని ఎన్నికలహామీ ఇచ్చి ఇపుడు రెట్టింపు పెంచడం వినియోగదారుల్ నుమోసగించడ కాదా అని ప్రశ్నిస్తున్నారు. కావున తక్షణమే అదనపు చార్జీలు అన్ని రద్దుచేసి అసలు బిల్లు సొమ్ములు మాత్రమే కట్టించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా

ఈ నెల 4వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. నిధి మీనా ఒక ప్రకటనలో తెలిపారుప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా ఆ ప్రకటనలో కోరారు.

## గ్రామ స్వరాజ్య స్థాపన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**ఎన్డీఏ డబుల్ ఇంజన్ ప్రభుత్వం,అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదు. చిన్న గ్రామంలో ఒకేరోజున రూ 45 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు.**



పోడూరు నవంబర్ 3 మనం న్యూస్ : ఆదివారం పోడూరు మండలం వద్దిపర్రు గ్రామంలో రూ 45 లక్షలు వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసి,శిలాఫలకాలను మంత్రి నిమ్మల రామానాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు.గత ఐదేళ్లలో గ్రామాలలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, గుంతల రోడ్లతో ప్రజలంతా నరకయాతన పడ్డారని బాధలు వర్ణాతీతం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు పట్టాలెక్కాయని తెలిపారు. అధికారంలోకి వచ్చిన మొదటి మాసం 1 వ తేదీన విడతల వారీగా కాకుండా ఒకేసారి పింఛన్లు పెంచి, మూడు నెలలు బకాయిలు కలిపి రూ 7 వేలు రూపాయలు ప్రతిగడపకు వెళ్ళి లబ్ధిదారులకు అందజేశామని అన్నారు.వివిధ సామాజిక పెన్షన్లను రూ 3 వేల నుండి రూ 4 వేలకు, దివ్యాంగులకు 3 వేలు నుండి రూ 6 వేలుకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 5 వేలు నుండి రూ 15 వేలు ఇస్తూ భరోసా కల్పిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం రూ 1600 కోట్లు రైతు బకాయిలు చెల్లించలేదని మన ప్రజా ప్రభుత్వంలో రైతులకు చెల్లించామని మంత్రి అన్నారు. దీపావళి కానుకగా అర్హులైన నిరుపేదలందరికీ ఉచిత గ్యాసు సిలిండరు పథకాన్ని ప్రారంభించామని అన్నారు.వద్దిపర్రు గ్రామానికి శాశ్వత పరిష్కారం చూపి వరద ముప్పునుండి కాపాడతామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ డిఇ కలవకొలను దుర్గా రామస్వామి, యంపిడివో డి.యస్.యల్. మంగ కుమారి, ఈవోపిఆర్డి కె.యం.వైభవతి, యంపిపి సబ్బితి సుమంగళి సాగర్ ,గ్రామ సర్పంచి వడ్లపాటి రాజేంద్ర ప్రసాదు, యంపిటిసి సభ్యులు విపర్తి శారద చిట్టిబాబు ,నాయకులు పెనుమత్స రామభద్రిరాజు, పెచ్చేట్టి బాబు,మామిడిశెట్టి పెద్దిరాజు,బోనం చినబాబు, పాలవలస తులసీరావు,శీలం శ్రీనివాసు, మైలే రాజేష్, గ్రామ నాయకులు,టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, ఎక్కువ సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

## రాజీవ్ నగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

- తమ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి వినతిపత్రం.
- సమస్యల పరిష్కరానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపిన కాలనీ వాసులు.



జీలుగుమిల్లి, నవంబర్ 3(మనం న్యూస్):తమ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి వినతిపత్రం అందచేశారు బుట్టాయగూడెం మండలం రాజీవ్ నగర్ కాలనీ గ్రామ కమిటీ సభ్యులు.ఆదివారం మండలంలోని బర్రింకలపాడు గ్రామంలో పోలవరం శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చిర్రిని కలిసి గ్రామంలో మేము నివసిస్తున్న ప్రాంతంలో మౌలిక సమస్యల పరిష్కారం చేయాలని,కమ్యూనిటీ హాల్ నిర్మించాలని,దళితపేట ఇళ్ల పైనుండి వెళుతున్న 11కె.వి విద్యుత్తు లైను తొలగించాలని,డ్రైనేజీలు నిర్మించాలని,డ్రైనేజీలు పూడిక తీయాలని వినతిపత్రం అందచేశామని కాలనీ వాసులు తెలిపారు.ఎమ్మెల్యే వెంటనే స్పందించి గ్రామ సమస్యల్ని పరిష్కరిస్తానని 11కె.వి విద్యుత్ లైన్ షిఫ్ట్ చేయించి,పంచాయతీ డ్రైనేజీ శుభ్రం చేయాలని అధికారులను ఆదేశిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఏ.ఫ్రాన్సిస్,రాజీవ్ నగర్ కాలనీ గ్రామ కమిటీ సభ్యులు బి.మంగ,కుమారి, బాలు,వెంకాయమ్మ, మార్తమ్మ,బి.సుజాత,పి.మందాకిని,ఎం.మేరీ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళుగా పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం

- నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ముక్కామల గ్రామంలో గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు
- రాష్ట్రవ్యాప్తంగా రహదారులు కొత్త రూపు సంతరించుకుంటున్నాయన్న మంత్రి కందుల దుర్గేష్
- రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే తమ ధ్యేయమన్న మంత్రి కందుల దుర్గేష్
- సంక్రాంతిలోపు రోడ్లపై ఉన్న గుంతలన్నీ పూర్తి చేయాలన్న ధ్యేయంతో పనిచేస్తున్నామని వెల్లడి
- గత ఐదేళ్లలో రోడ్లు నరకానికి కేరాఫ్ అడ్రస్ గా మారాయని విమర్శించిన మంత్రి కందుల దుర్గేష్





నిడదవోలు నవంబర్ 3 మనం న్యూస్ మిషన్ పాత్ హోల్ ఫ్రీ ఏపీ పేరిట రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతులు చేపట్టి గుంతల్లేని రహదారుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ముక్కామల గ్రామంలో గుంతలు పూడ్చే కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో రహదారులు నరకానికి చిరునామాగా మారిన నేపథ్యంలో ప్రజలను ప్రమాదాల భారం నుంచి కాపాడేందుకు గుంతల పూడ్చే కార్యక్రమానికి నాంది పలికామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో కొత్త రోడ్ల మాట అలా ఉంచితే కనీసం ఉన్న రహదారులను బాగుపరచుకోవాలన్న ఆలోచన కూడా చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రంలో రహదారుల మరమ్మతుల కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి వివరించారు..పూర్తిస్థాయిలో రోడ్లను అభివృద్ధి చేసేందుకు దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటో తేదీనే లబ్ధిదారులకు గుమ్మం వద్ద అందిస్తుందన్నారు.పెన్షన్ ను రూ 3,000 నుంచి 4 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.దివ్యాంగులకు 6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15,000 పింఛన్ ఇస్తున్నామని మంత్రి గుర్తు చేశారు.మెగా డీఎస్సీ పేరుతో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకంలో భాగంగా దీపం-2 పథకాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు..ఏడాదికి మూడు సిలిండర్లు ప్రతి నాలుగు నెలల చెప్పున ఒక్కోటి ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. లబ్ధిదారులు ఆ నాలుగు నెలల కాలంలో ఎప్పుడైనా సిలిండర్ బుక్ చేసుకోవచ్చున్నారురాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ రాష్ట్రాన్ని సుభిక్షంగా ఇచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే వివిధ పథకాలన్నీ అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. జూలై నెలలో ఎర్ర కాలువ ధాటికి ముంపుకు గురైన రైతాంగాన్ని ఆదుకునేందుకు త్వరలోనే ఇన్పుట్ సబ్సిడీని అందిస్తామన్నారు.. గత ప్రభుత్వాధినేత తన విలాసం కోసం రూ.500 కోట్లతో రాజప్రసాదం లాంటి రిషికొండ ప్యాలెస్ ని నిర్మించుకున్నారని అది అవినీతికి పరాకాష్టకం నిలుస్తుంది అన్నారు.. రిషి కొండ ప్యాలెస్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.. ప్రజల సొమ్ముతో ప్యాలెస్ కట్టుకున్నారని, ఆ సొమ్ముతో ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టవచ్చు అన్నారు. ప్రభుత్వాలు ప్రజల శ్రేయస్సుకోసం పని చేయాలి తప్ప ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసేలా వ్యవహరించకూడదన్నారు. త్వరలోనే రిషికొండ ప్యాలెస్ ను దేనికోసం వినియోగించాలో నిర్ణయిస్తామన్నారు.. మూడు పార్టీల కలయికతో నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, పాత్ హెూల్స్ ఫ్రీ గా ఆర్ అండ్ బి రహదారులను చక్కదిద్దే కార్యక్రమం కింద నిడదవోలు నియోజక వర్గంలో రూ.79 లక్షలతో పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ దిశలో ప్రధాన రహదారి మార్గంలో గుంతలు లేని గ్రామం, మండలం, నియోజక వర్గం, జిల్లా, రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలను తీసుకోవడం జరుగుతోందనీ పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో ఎన్ఆర్ఈజిఎస్ కింద సీసీ రోడ్లు, ప్రధాన రహదారులకు అనుసంధానం చేస్తూ, అదే విధంగా రుడా అధ్వర్యంలో, అర్బన్ ప్రాంతాలలో కూడా ప్రాధాన్యతా క్రమంలో అనుసంధాన రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకునే క్రమంలో మౌలిక వసతులు కల్పించడం పై దృష్టి పెట్టడం జరిగిందనీ కలెక్టరు తెలిపారు. రాబోయే సంక్రాంతి నాటికి మీ ఇంటికి వొచ్చే బంధువులకు గుంతలు లేని రహదారుల ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగింది అని పేర్కొన్నారు. నిర్దుష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఆయా పనులని పూర్తి చేయనున్నట్లు తెలిపారు.మాజీ శాసన సభ్యులు బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గుంతలు లేని రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. వర్ష కాలం ముగియటంతో జనవరి లోగా రహదారుల మరమ్మత్తులు చేపట్టడం పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు చేపట్టడం ద్వారా ప్రమాదాలను నివారించే క్రమంలో ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి దిశా నిర్దేశంలో రాష్ట్రంలో దశల వారీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మిషన్ విధానంలో అమలుచేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మిగిలిన రహదారుల పనులని పూర్తి చెయ్యడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు...

## నేడు పాలకొల్లు లో ఉచిత వైద్య పరీక్ష శిబిరం

పాలకొల్లు, నవంబర్ 3, మనం ప్రతినిధి:స్వచ్ సేవా భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిజెపి నేత రావూరిసుధ పుట్టిన రోజు సందర్భంగా సోమ వారం లయన్స్ క్లబ్ నందు మెగా వైద్యాశిబిరం నిర్వహిస్తున్నామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.కాకినాడ పార్లమెంట్ ఇంచార్జి రావూరి సుధ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ శిబిరంలో మణిపాల్ వైద్యులచే మహిళలకు కాన్సర్ స్క్రీనింగ్,రొమ్ము కాన్సర్ పరీక్షలు,విష్ణు డెంటల్ కాలేజ్ భీమవరం వారిచే ఉచిత దంత పరీక్షలు,కిమ్స్ అమలాపురం వారిచే గుండె,ఎముకల,నేత్ర సంబంధిత పరీక్షలు నిర్వహిస్తారు అనిఈ శిబిరంలో పేద రోగులకు బీపీ,షుగర్,ఈసీజీ పరీక్షలు ఉచితంగా చేస్తారు.

## కృష్ణా జిల్లా తాడంకి జిల్లాపరిషత్ స్కూల్ శతాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం




గాంధీనగర్ నవంబర్ 3 మనం న్యూస్:కృష్ణా జిల్లా తాడంకి జిల్లాపరిషత్ స్కూల్ శతసంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించాలని కమిటిని ఏర్పాటుచేయటం జరిగినదని గుత్తా వీర శేఖర్ రావు తెలిపారు. గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రాంతీయ ప్రచార సమావేశంలో గుత్తా వీర శేఖర్ రావు సభ్యులకు తెలియజేశారు.ప్రెసిడెంట్, సెక్రటరీ గా తాడంకి గ్రామం వాస్థవ్యులు జక్కి శ్రీనివాస రావు, ఏనుగు మస్తాన్ రావు , కోశాధికారిగా పులి సాయిబాబు, ఇరవై మంది కార్యవర్గ సభ్యులను ఇరవై మంది స్థానిక పెద్దలు, ఎన్నుకోబడ్డారు.ఎన్.ఆర్.ఐ సభ్యులు డా"కాకర్ల రాజేంద్ర ప్రసాద్, వ్యపారవేత్త యలమంచిలి వాసుదేవరావు, స్థానిక శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ని ప్రకటించటం జరిగింది.ఈకార్యక్రమంలో రైతుభాంథవ్యుడు యలమంచిలి శివాజి , ప్రముఖ రొటేరియన్ జి.వి రామారావు , వెల్లంకి నాగభూషణ రావు తదితర పెద్దలు స్కూల్ గొప్పతనం వేడుకలు ఎంత గొప్పగా నిర్వహించాలలో వివరిచారు.

## తహాశీల్దార్ అయినా ఆర్డీఓ అయినా.. అదే చిరునవ్వు.. అవే సేవలు.

**అదే ఆర్డీవో రాజు... ప్రేమ పూర్వక నైజం**



పాలకొల్లు, నవంబర్ 3, మనం ప్రతినిధి: ఓ మండల మెజిస్ట్రేట్, తహాసిల్దార్ ప్రజలతో చనువుగా ఉంటే ఏ పనైనా మొహమాటానికి చేయాల్సి వస్తుందని,దానివల్ల లబ్ది వుండదని అందువల్ల ప్రజల తో అంటి ముట్టనట్లు దూరంగా ఉండే ఆఫీసర్లను నిత్యం మనం ఎంతో మందిని చూస్తుంటాం. కానీ అందుకు భిన్నంగా ఉంటారు ప్రస్తుతం నర్సాపురం రెవెన్యూ డివిజనల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న దాసిరాజు. ఆయన గతంలో నర్సాపురం, పాలకొల్లు తహసీల్దారు గాను, భీమవరం, కృష్ణాజిల్లా లలో ఆర్డీవో గాను విధులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆయన తహసిల్దార్ గా ఈ ప్రాంతం లో చేసిన సమయంలో ను, ఇప్పుడు కూడా, ఎవరైనా ప్రజలు సమస్యలపై కార్యాలయానికి వస్తే వారిని చిరునవ్వుతో ఆహ్వానించి, పేదవాడికి ఎంత గౌరవం ఇచ్చారో అదే గౌరవం కోటీశ్వరుడు కి కూడా ఇచ్చి వారి సమస్యలు పరిష్కరించేవారు. ఆయన రెవెన్యూ డివిజనల్ అధికారిగా నరసాపురం వస్తున్నారంటే డివిజన్లోని ప్రజలందరూ ఇంట్లో కుటుంబ సభ్యుడు వచ్చినంత సంతోషం వ్యక్తం చేశారంటే ఆయన పట్ల ప్రజలకు ఎంత మక్కువ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఆయన ఓ పబ్లిక్ సర్వెంట్ గా గుర్తుంచుకుని ప్రజలకు సేవలు అందిస్తున్నారంటే ఆయన గొప్ప వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవచ్చు. ఆయన సర్వీస్ లో ఏ ప్రాంతంలో ఉద్యోగం చేసిన ఎక్కడ కూడా చిన్న మచ్చ కూడ లేకుండా విధులు నిర్వహించి ప్రజల మన్నలను పొందారంటే ప్రజలకు ఆయన పట్ల ఉన్న ఆప్యాయతను, ఆయన నీతి, నిజాయితీ లను అర్థం చేసుకోవచ్చు.

**నేటి తరానికి స్పూర్తిగా నిలుస్తున్న ఆర్డీవో రాజు:**

ఎక్కడ ఏ ప్రాంతంలో చూసినా ఎంతోమంది ఈ పని చేస్తే నాకేంటి ప్రయోజనం అనే ధోరణిలో ఉన్న అధికారులను చూస్తున్న ప్రస్తుత తరుణంలో నేటి తరానికి ఆర్డీవో దాసిరాజు స్పూర్తిగా నిలుస్తున్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలనే మనస్తత్వంతో విధులు నిర్వహిస్తున్న ఆర్డీవో రాజు తాసిల్దార్ గా ఎలా చిరునవ్వుతో విధులు నిర్వహించేవారో నేడు ఆర్డీవో గా కూడా అదేవిధంగా విధులు నిర్వహిస్తున్నారు. ఇదే విధంగా ఆర్డీవో దాసి రాజును ఇప్పుడు ఏపీలో పని చేస్తున్న అటెండర్ నుంచి ఐఏఎస్ వరకూ గల ఉద్యోగులందరూ స్పూర్తిగా తీసుకోవాలని, ఫ్రెండ్లీ ఆఫీసర్ గా పేరు తెచ్చుకుని ప్రజల మన్ననలు పొందాలని ప్రజలందరూ ముక్తకంఠంతో ఆకాంక్షిస్తున్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్ పై అవగాహన, ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభం.



మైలవరం నవంబర్ 03 మనం న్యూస్:రాష్ట్రంలో కృష్ణ, గుంటూరు పట్టభద్రుల స్థానానికి జరగబోవు ఎమ్మెల్సీ ఎలక్షన్ పై అవగాహన కల్పించి, ఓటు నమోదు చేసుకునే కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల కేంద్రము లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించారు.మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ పై అవగాహన కల్పించి, ఓటు నమోదు చేసుకోవడానికి ఆరోవ తారీకు చివరి తేదీ కావడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యావంతులందరు తమ యొక్క ఓటింగ్ హక్కును ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవి కుమార్ (వెంకయ్య), లంక రామకృష్ణ, వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, బిసి సెల్ మైలవరం అధ్యక్షులు పటాపంచల నరసింహారావు, సీనియర్ నాయకులు బురుసు శివ, పజ్జూరు రామకృష్ణ, బడుగు రమేష్, పజ్జూరు శ్రీనివాసరావు, దాసరి హనుమంతరావు, ఉయ్యూరు రమణ, మందాడి కోటేశ్వరరావు, కలేకూరి రవి కుమార్, దుర్గా జగదీష్ నక్కనబోయిన మరియు తదితరులు పాల్గొన్నారు.

## కోడి కత్తులు కట్టే వారిపై చర్యలు

**రాబోవు సంక్రాంతి పండుగ సందర్భంగా అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటూ, కోడిపందేములు జరగకుండా కోడి కత్తులు తయారు చేసే వ్యక్తులపై కొరడా జులిపించిన పోలీసులు.**



మైలవరం నవంబర్ 3 మనం న్యూస్: ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు , రురల్ డీసీపీ కె, ఎమ్ మహేశ్వర రాజు, పర్యవేక్షణ లో, మైలవరం ఏసీపీ వై, ప్రసాదరావు ఆధ్వర్యంలో, మైలవరం ఇన్స్పెక్టర్ డి,చంద్రశేకర్ మరియు తిరువూరు ఇన్సెక్టార్ కె, గిరి బాబు నేతృత్వంలో, మైలవరం మరియు తిరువూరు నియోజిక పరిధిలోని తిరువూరు, విస్సన్నపేట, ఏ కొండూరు, జి కొండూరు మరియు రెడ్డిగూడెం మండలాలో కోడి పందేలకు అవసరమయే కోడికత్తులు తయారు చేసే స్థావరాలపై ఆరు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దాడులు చేసి 17 మంది వ్యక్తుల వద్ద నుండి 1120 కోడి కత్తులు సీజ్ చేసి 16 కేసుల ను నమోదు చెయ్యటం జరిగింది.

# పేదవాని స్వంత ఇంటికల కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- టిడ్కో గృహాలలో మిగిలిన లబ్ధిదారులను గృహప్రవేశాలు చేయించటమే నా ప్రథమ కర్తవ్యంలి
- టిడ్కో గృహావాసులకు రూ 8 లక్షలతో కొత్త వాహనం ప్రారంభంలి.
- రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు



పాలకొల్లు, నవంబర్ 3, మనం ప్రతినిధి:పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని టిడ్కో గృహాల వాసులకు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ 8 లక్షలు వ్యయంతో మరో కొత్త వాహనాన్ని కాలనీవాసులు, మహిళలు సమక్షంలో మంత్రి నిమ్మల రామానాయుడు ఆది వారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కాలనీవాసులు వివిధ పనుల నిమిత్తం గాంధీ బొమ్మల సెంటరు, ఆర్టీసీ బస్టాండు,రైల్వే స్టేషను, తదితర ప్రాంతాలకు వెళ్ళాలి అంటే దూరం కావడంతో ఏటువంటి వాహనాలు లేక ముఖ్యంగా మహిళలు నడిచి వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఒక్కొక్క మనిషి పట్టణ పనులకు వెళ్లాలంటే కనీసం ఆటో ఖర్చు 200 రూపాయలు అవుతుందని, నిరుపేదలు కనుక ఆ సొమ్ముతో ఒకరోజు గడుస్తుందన్నారు. దృష్టిలో పెట్టుకుని గతంలో ఉచిత ప్రయాణ వాహనాన్ని ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని అప్పటినుంచి కాలనీ ప్రాంతవాసులు ఉదయం నుంచి రాత్రి వరకు ఫుల్ లోడుతో ఉచిత వాహనంలో రాకపోకలు సాగించేవారని అన్నారు. ఆ వాహనం పాతది కావడంతో రిపేర్లు సమయం కాలనీ వాసులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలతో మరో కొత్త వాహనాన్ని కొనుగోలు చేసి ఈరోజు కాలనీ వాసులు సమక్షంలో ప్రారంభించడం జరిగిందన్నారు. మిగిలిన గృహాలలో కూడా మౌలిక సదుపాయాలు పూర్తిచేసి నూటికినూరు శాతం లబ్ధిదారులకు తాళాలు ఇచ్చి గృహప్రవేశాలు చేయిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.కాలనీవాసులకు ప్రత్యేకంగా ఉచిత వాహనాన్ని ఏర్పాటు చేసినందుకు మంత్రి రామానాయుడుకు కాలనీవాసులు, మహిళలు మంత్రి రామానాయుడు కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు జీవి,పెచ్చెట్టి బాబు,బోనం చినబాబు, పొట్నూరి శ్రీనివాస రావు, బందెల భాస్కరరావు, బిరుదుకోట సోమశేఖర్, జగ్గురోతు రాంబాబు, మల్లంపల్లి ఫకీరు బాబు, మామిడిశెట్టి పెద్దిరాజు, చిట్టూరి,సీతారామాంజనేయులు, కడలి గోపాల రావు,బోనం నాని, అరిమిల్లి రామ శ్రీనివాసు,పీతల శ్రీనివాసు, చినమిల్లి గణపతి రావు, టిడిపి, జనసేన,బిజెపి నాయకులు,టిడ్కోకాలనీ మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వీఆర్ఏలు ధర్నాలో పాల్గొనకూడదు




గాంధీనగర్, నవంబర్ 3, మనం న్యూస్:ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపరుస్తారని నమ్మకం ఉంది కావున రేపు జరగబోయే 4, 18 తేదీలలో ధర్నాలో వీఆర్ఏలు ఎవరు పాల్గొనకూడదని పిలుపునిస్తున్నామని వి.అర్.ఏ సంఘం రాష్ట్ర అధ్యకులు అంజి పేర్కొన్నారు.ఈ మేరకు గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశం జరిపారు. ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సి.ఐ.టియు అనుబంధంగా గత ప్రభుత్వంలో అనేక ధర్నాలు ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం విఆర్ఎలకు ఏం న్యాయం చేయలేదని ప్రతిపక్షంలో ఉన్న టిడిపి పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ కర్నూల్ జిల్లాలో వీఆర్ఏ సమస్యలపై ముఖాముఖి కార్యక్రమం ప్రస్తుత మంత్రి నారా లోకేష్ చేత నిర్వహించడం జరిగిందన్నారు. వీఆర్ఏ సమస్యలను ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలోపు పరిష్కారం చేస్తామని నారా లోకేష్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సంవత్సరం గడువులోపు వీఆర్వేలకు పేస్కేల్, నామిని, ప్రమోషన్లు, వాచ్మెన్ అటెండర్, జీప్ డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్, స్వీపర్ పోస్టులను భర్తీ చేస్తానని నారా లోకేష్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాదిరిగా మాట ఇచ్చి మాట తప్పటువంటి ప్రభుత్వం మాది కాదు అని వందలాది మంది సమక్షంలో నారా లోకేష్ మాట ఇవ్వడం జరిగిందన్నారు. నారా లోకేష్ ఇచ్చినటువంటి విధంగానే మంత్రి నారా లోకేష్ టీమ్ వీఆర్ఎ సంఘం రాష్ట్ర నాయకత్వానికి ఫోన్ ద్వారా వీఆర్ఏ ఫైల్ ని ఫాలోఅప్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వీఆర్ఎలకు సానుకూలంగా ఉంది దయచేసి వీఆర్ఏలు ఎవరు కూడా ఆందోళన అవసరం లేదని ప్రభుత్వానికి తెలుసని అన్నారు. కానీ కొంతమంది ప్రభుత్వం నికి వ్యతిరేకంగా ధర్నాలు చేసి వీఆర్ఎల జీవితాలను పక్కదారి పట్టించడానికి రాష్ట్ర అధ్యక్షుడు సమాచారం తెలియకుండా రాష్ట్ర ముఖ్య నాయకత్వానికి సమాచారం ఇవ్వకుండా కొంతమంది వ్యక్తిగత స్వార్ధపూరితమైనటువంటి పబ్లిసిటీ కోసం వీఆర్ఏలకు మంచి జరుగుతున్నటువంటి సమయంలో ప్రభుత్వం ఇచ్చిన గడువు పూర్తి కాకముందే ధర్నా ను చేద్దామని పిలుపునివ్వడం వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్మికుల పక్షాన నిలబడినటువంటి సి.ఐ.టి.యు విరుద్ధంగా కొంతమంది వీఆర్ఏ ల భవిష్యత్తు పై ఆలోచన చేయకుండా తొందరపాటు నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నడిపించాలని చూస్తున్నాడు వారిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీని అమలు చేస్తారని నమ్మకం ఉంది అన్నారు. కావున రేపు 4 తేదీ, 18వ తేదీ జరుగు కార్యక్రమాల్లో ఎవరు కూడా పాల్గొనకూడదని రాష్ట్ర అధ్యకులు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకత్వం అంజనేయులు, రమేష్, లక్ష్మణ్, వినాయకుడు, కోదండ, వాసు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ కంటి ఆసుపత్రి సేవలు అభినందనీయం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు






పాలకొల్లు, నవంబర్ 3, మనం ప్రతినిధి: పాలకొల్లు లో ఆర్ఆర్ లైన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో గత మూడున్నర దశాబ్దాలకు పైబడి పేదలకు అందజేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లైన్స్ క్లబ్ హాలులో ఆదివారం జరిగిన లైన్స్ క్లబ్, లయన్స్ కంటి ఆసుపత్రి సంయుక్త వేడుకల్లో మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా లైన్స్ కంటి ఆసుపత్రిలో ఐదు కోట్ల రూపాయలు విలువైన ఆధునిక వైద్య పరికరాలను మంత్రి రామానాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లైన్స్ కంటి ఆసుపత్రి వైద్య సేవలను పలువురు కొనియాడారు. ఈ సభలో విజయ్ కుమార్ రాజు, చిగురుపాటి వరప్రసాద్, చంద్రశేఖర్ శెట్టి, డాక్టర్ సత్యనారాయణ మూర్తి, ఎన్ వి ఎస్ పాపారావు నాయుడు, కెవిఆర్ నరసింహారావు, నందుల సీతారామారావు, కె.వి నరసింహం, మోహన్ గుప్త, ప్రవీణ్ భాను, కామేశ్వరరావు, జనార్ధన్ గుప్త, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం వారి గోదావరి హారతికి జ్యోతుల నెహ్రూ కు జ్యోతుల నవీన్ కు ఆహ్వానం.



జగ్గంపేట నవంబర్ 3: మనంన్యూస్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్ట్ గోదావరి హారతికి టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఆహ్వానం అందించిన ప్రాజెక్ట్ నిర్వహణ అధికారి పగడాల ఆనంద తీర్థ చార్య ముందుగా జ్యోతుల నవీన్ ను తిరుమల వెంకటేశ్వర స్వామి వారి శేష వస్త్రంతో అలంకరించి తిరుమల శ్రీవారి లడ్డు వడ ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 4వ తేదీ కార్తీక సోమవారం సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 7:30 వరకు కొవ్వూరు గోపాద క్షేత్రం వద్ద గోదావరి హారతి నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ను ఆహ్వానించడానికి విచ్చేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుర్రి సత్తిబాబు, తోలేటి సూర్యనారాయణ, గద్దె మారుతి, పుర్రె సూరన్న, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతినిధులు ఎన్ వెంకటేష్, పి త్రిమూర్తులు, ఎన్ వి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



మంత్రి దుర్గేష్

నిడదవోలులో జనసేన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

ప్రజలు తమ సమస్యలను విన్నవించేందుకు ఏర్పాటు చేశామని పేర్కొన్న మంత్రి



నిడదవోలు నవంబర్ 3 మనం న్యూస్ నిడదవోలు నియోజకవర్గ సమస్యలను తెలిపేందుకు, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిత్యం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో స్థానికంగా కూటమి కార్యాలయం ఏర్పాటు చేశామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఆదివారం ఉదయం నిడదవోలు పట్టణంలోని ఒకటో వార్డు బాలాజీ నగర్ లో ఈ మేరకు జనసేన కార్యాలయాన్ని మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను విన్నవించేందుకు కూటమి కార్యాలయం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యుడిగా, రాష్ట్ర మంత్రిగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..ప్రజలు,జనసేన,బీజేపీ,టీడీపీ కార్యకర్తల సమస్యలకు పరిష్కారం లభించే వేదిక అన్నారు. జనసేన, బిజెపి, టిడిపి నాయకులు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాలని కోరారు. కార్యాలయంలో సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తమ దృష్టికి తెచ్చి పరిష్కరిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని మంత్రివర్గంలో సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి దిశా నిర్దేశంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు...

## తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు మేళ



మైలవరం నవంబర్ 03 మనం న్యూస్:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టి డి పి సభ్యత్వం నమోదు కార్యక్రమం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కోమటి సుధాకర్ రావు సారథ్యంలో గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించటం జరిగినది. సుమారుగా ఈ ఒక్కరోజే 180 సభ్యత్వ నూతన / పునరుద్ధరణ చేయటం జరిగినది.

## రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు, నవంబర్ 3, మనం ప్రతినిధి: మండలంలోని శివదేవుని చిక్కాల గ్రామంలో శ్రీ రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని ఆయన ఛాంబర్ లో నిమ్మల రాఘవేంద్ర ట్రస్టు ఆధ్వర్యంలో ఏబీపీఎం జేఏవై బీమా పథకంలో 70 ఏళ్లు దాటిన వృద్ధులకు పేర్లు నమోదు చేయించి కార్డులు అందజేసే కార్యక్రమాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డే సోమశేఖర్ గని, మాజీ సొసైటీ అధ్యక్షుడు ర్యాలీ శివరామకృష్ణ ప్రసాద్, ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాసరావు, జీవి, పి బాబు, ట్రస్ట్ సభ్యులు నిమ్మల సత్యనారాయణ, ఎక్సైజ్ ఎస్సైలు పాల్గొన్నారు.

## గోదావరి రేవుల వద్ద హెచ్చరిక బోర్డులు,పోలీస్ భద్రత పోలవరం ఎస్ఐ పవన్ కుమార్





పోలవరం,నవంబర్ 3 (మనం న్యూస్):కార్తీకమానం సందర్భంగా పోలవరం మండలం గోదావరి నది తీరంలో పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు అధికారులు నిర్ణయించిన రేవులలో మాత్రమే స్నానాలు చేయాలని పోలవరం ఎస్సై పవన్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున, గోదావరి లోతుగా ఉన్నందున భక్తులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ స్నానాలు చేయాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందని అన్నారు. తెల్లవారుజామున పుణ్య స్నానాలకు వెళ్లే భక్తులు ఒంటరిగా కాకుండా సమూహంగా వెళ్లాలని సూచించారు. చిన్నపిల్లలు వృద్ధులు స్నానం చేసేటప్పుడు వారికి సంబంధించిన వారు వెంట ఉండాలన్నారు. అధికారుల సూచనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో కార్తీక మాసం నెల రోజులు ప్రశాంతంగా పూజలు చేసుకోవాలని కోరారు. పట్టిసీమ శివ క్షేత్రానికి వెళ్లే భక్తులు లాంచిపై నది దాటే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఆలయాలకు, తీర్థయాత్రలకు వెళ్లే భక్తులు ఇంటికి తాళాలు వేసుకోవడంతో పాటు తమ ఇంటిని చూస్తూ ఉండమని ఇరుగుపొరుగు వారికి చెప్పడం మంచిదన్నారు.

## నవంబర్ 21 న నష్టపరిహారం సొమ్ము పంపిణీ

కాట్రేనికోన నవంబర్ 3 మనం న్యూస్ ప్రపంచ మత్స్య దినోత్సవం నవంబరు 21 తేదినాడు ఓ ఎన్ జీసీ సంస్థ నుండి అగ్నికుల క్షత్రియులకు ఇవ్వవలసిన నష్టపరిహారం సొమ్ము జిల్లా మొత్తం 23,458 మందికి 149 కోట్ల 99 లక్షల 74 వేల 894 రూ. ముమ్మిడివరం నియోజకవర్గంలో 20878 మందికి రూ.133,50,01,954 చెల్లించడానికి ఓ ఎన్ జీసీ సంస్థ వారు, ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ బాలయోగి మరియు జిల్లా కలక్టరు, అధికారుల సమక్షములో అంగికరించడం జరిగినదని, నవంబరు 21 తేదినాడు ఒక్కొక్క లబ్ధిదారులకు 63, 943 రూ. చొప్పున బ్యాంకు ఖాతాలలో జమ చేయుట జరుగుతుందని ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, వాద్రేవు వీరబాబు, అర్ధాని శ్రీను, దండుప్రోలు సత్యం, బొమ్మిడి లింగేశ్వర రావు, సంగాని సూర్యనారాయణ, సంగాని వెంకటేష్, మందాల గంగ సుర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమం

అమలాపురం, నవంబర్ 3, మనం ప్రతినిధి ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఈనెల 4 సోమవారం యధావిధిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్లోని గోదావరి భవన్ లో జరుగునని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక కాట్రేనికోన



నవంబర్ 3 మనం న్యూస్ కాట్రేనికోన మండల ఆర్ఎంపి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ను ఆదివారం నియమించడం జరిగింది. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గా మీరా మహమ్మద్, అధ్యక్షులు గా బొమ్మిడి ధర్మా రావు, ప్రధాన కార్యదర్శి గా ఎస్ కే మక్బూల్,, ట్రే జరర్ గా ఆర్ సురేష్ బాబు ను నియమించడం జరిగింది మండల ఆర్ ఎం పి, పి ఎం పి అసోసియేషన్ ఫౌండర్ తిరుగుళ్ల ధర్మారావు, కోనసీమ పెద్దలు నిమ్మకాయ లక్ష్మణరావు కంబాల బాబురావు, ఎండి రఫీ, దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఏలుబండి త్రిమూర్తులు సమక్షంలో కొత్త కార్యవర్గం నియమించడం జరిగింది. నూతన కార్యవర్గం ను పెద్దలు అభినందించారు

## అంతర్వేది ఆలయ సన్నిధి లో కృష్ణా జిల్లా కలెక్టర్



అమలాపురం నవంబర్ 3 మనం ప్రతినిధి సఖినేటిపల్లి మండలం , అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నందు కార్తిక మాసం రెండవరోజు ఆదివారం పురస్కరించికొని అధిక సంఖ్యలో భక్తులు అయ్యప్ప దీక్షా మాలదారణ భక్తులు విచ్చేసి , శ్రీ స్వామి వారిని దర్శించుకొనియున్నారు. శ్రీ స్వామి వారి సన్నిదిలో ప్రతి నిత్యం నిర్వహించే శ్రీ నారసింహ సుదర్శన హొమం నందు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని , తీర్ధ ప్రసాదములు స్వీకరించారు. తదనంతరం శ్రీ స్వామి వారి ఆలయములో అత్యంత ప్రాచుర్యం పొందిన నిత్యాన్నదానం నందు స్వామి వారి అన్నప్రసాదము స్వీకరించారు. ఈ కార్యక్రమములలో భక్తులకు ఏవిదమైన అసౌకర్యములు కలగకుండా , క్యు లైన్ , మంచినీటి సదుపాయం , మొదలగు ఏర్పాట్లు ఆలయ సిబ్బంది చేసియున్నారు. కృష్ణాజిల్లా కలెక్టర్ డి . కే . బాలాజీ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు,వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదఆశీర్వచనం అందించారు, వీరికి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ శ్రీ స్వామి వారి చిత్రపటం మరియు ప్రసాదం అందించారు

## అత్యంత వైభవంగా శ్రీనివాస కళ్యాణం, పల్లకి సేవ, స్వామి వారి ఊరేగింపు.



పోలవరం,నవంబర్ 3 (మనం న్యూస్): మండలంలో కొత్త పట్టిసీమలో ఆదివారం శ్రీనివాస కళ్యాణం, పల్లకి సేవ, గ్రామంలో ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగాయి.ఆచార్య శ్రీ చిన్న జీయర్ స్వామి మంగళా శాసనములతో శ్రీ రాధా మనోహర దాస్ ప్రభూజీ ఆధ్వర్యంలో గూడపాటి వారి రామాలయం దగ్గర గ్రామస్తులు సమక్షంలోశ్రీనివాస కల్యాణం మహొత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.కోలాట భజన డోలు, సన్నాయి మేళాలతో సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తి శ్రద్దలతో భక్తులు గ్రామంలోని వీధి వీధినా పల్లకీ సేవలతో అలివేలు మంగతాయారు సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పల్లకిలో ఉంచి భుజాలపై మోస్తూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.108 ఉచిత శ్రీనివాస కల్యాణ మహొత్సవం సంకల్పంలో భాగంగా ఆదివారం కొత్త పట్టిసీమలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అర్చనలు, దివ్య ప్రబంధ పారాయణాలు, సేవా కాలం, సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామోత్సవం, కళ్యాణ మహొత్సవం వంటి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు మైగాపుల దుర్గా ప్రసాద్, గ్రామ పెద్దలు, మహిళలు ,భక్తులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..


# రుషికొండ భవనాలను ఏం చేయాలి..?



విశాఖ పర్యటనలో రుషికొండ కట్టడాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు..విలాసాల కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకున్నారని మండిపడ్డారు. రాజులు, చక్రవర్తులు కూడా ఇలాంటి భవనాలు నిర్మించుకోలేదన్న ముఖ్యమంత్రి%ౌ%వందల కోట్ల ప్రజాధనంతో వ్యక్తిగత విలాసాల కోసం కట్టిన ఈ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలో ఆలోచిస్తున్నామన్నారు. ఈ మేరకు సలహాలు-సూచనలను ఇవ్వాలంటూ ప్రజలకు సూచించారు.వైసీపీ హయాంలో రూ.500 కోట్ల ఖర్చుతో నిర్మాణాలుగత వైసీపీ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.500 కోట్లు ఖర్చు చేసి రుషికొండపై ఏడు బ్లాక్‌ల్లో భవనాలు నిర్మించారు. అయితే జగన్ ప్రభుత్వం ఓటమి పాలవడంతో..ఈ భారీ భవనాలు చర్చనీయాంశమయ్యాయి. గత నాలుగు నెలలుగా ఇక్కడి భవనాలు, ఉద్యానవనాల నిర్వహణ, విద్యుత్ వినియోగం కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేస్తోంది ప్రభుత్వం. దీంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుండడంతో.. దీనిపై ఒక నిర్ణయానికి రావాలని భావిస్తోంది ఏపీ ప్రభుత్వం.మరోవైపు రుషికొండ భవనాలను ఏపీ రాష్ట్ర మ్యూజియంగా మార్చాలంటోంది..బుద్దిస్ట్ మాన్యుమెంట్స్ ప్రొటక్షన్ కమిటీ. ఉత్తరాంధ్రలో లభించిన బౌద్ధ అవశేషాలను భవనాల్లో ప్రదర్శనకు ఉంచాలని చెబుతోంది. జాతీయ-అంతర్జాతీయ సెమినార్ల కోసం పరిశోధకులకు కావలసిన సాంకేతిక సౌకర్యాలు కల్పించేలా భవవాలను వాడుకోవాలని ప్రభుత్వానికి ఆ సంస్థ సూచిస్తోంది.గతంలో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం కోసం రుషికొండలో భవనాలను నిర్మించినట్టు ప్రచారం జరిగింది. అయితే జగన్ ప్రభుత్వం ఓటమిపాలవడంతో.. ఇప్పుడు వాటిని కూటమి సర్కార్ ఎలా ఉపయోగించుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు రుషికొండలో భవనాలను చూసి ఆశ్చర్యపోతున్న చంద్రబాబు.. అమరావతిలో అలాంటి భవనాలు ఎందుకు కట్టలేకపోయారని ప్రశ్నిస్తోంది..వైసీపీ. రుషికొండలో నిర్మించిన అద్భుతమైన కట్టడాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ మండిపడుతోంది.నిర్వహణపరంగా చూస్తే రుషికొండ భవనాలు ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో.. ఈ భవనాలను ఏం చేయాలి? ఏ విధంగా ఉపయోగించాలి? అనే విషయాలపై ప్రభుత్వం ప్రస్తుతం దృష్టిపెట్టింది. మరోవైపు భవనంపై వివిధ సంఘాలు పలు సూచనలను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాయి. మరి దీనిపై కూటమి సర్కారు ఏ విధంగా ముందుకు వెళ్తుందో చూడాలి.

# బూటకపు వాగ్దానాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ ఫైర్



మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీ టార్గెట్ గా పలు విమర్శలు సంధించారు. కాంగ్రెస్ పార్టీ బూటకపు వాగ్దానాల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ ప్లాట్ ఫాం వేదికగా ప్రత్యర్థులపై ఘాటు విమర్శలు చేశారు. "కాంగ్రెస్ కు ఓటేస్తే అది పాలన ఉండదు, ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది, దోపిడి పెరుగుతుంది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. హర్యానా ప్రజలు వారి అబద్ధాలను ఎలా తిప్పికొట్టారో.. స్థిరమైన అభివృద్ధికి నిరంతరం శ్రమించే ప్రభుత్వానికి ఎలా పట్టగట్టారో దేశమంతటికీ తెలుసు. భారతదేశ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు..ని కాదు!" అంటూ విమర్శించారు.

### కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాజకీయాలపై..

"కర్ణాటకలో, కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాలలో బిజీగా ఉంది.. అభివృద్ధిని అందించడానికి కూడా ఇబ్బంది పడుతోంది.. అంతే కాదు, ఇప్పటికే ఉన్న పథకాలను కూడా వెనక్కి తీసుకోబోతున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గతంలో, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో వారు ఐదేళ్లపాటు ఎప్పుడూ చూడని కొన్ని పథకాలపై వాగ్దానం చేశారు. కాంగ్రెస్ ఎలా పని చేస్తుందో చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి".. అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు."నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న ఏ రాష్ట్రంలో చూసినా ఆర్థిక పరిస్థితి రోజు రోజుకీ అధ్వాన్నంగా మారుతోంది. ఇచ్చిన హామీలు నెరవేరడం లేదు. ఇది నిజంగా నమ్మి ఓటేసిన ప్రజల్ని మోసం చెయ్యడమే. ఇలాంటి రాజకీయాల వల్ల పేదలు, యువకులు, మహిళలు, రైతులు బాధితులవుతున్నారు. అమలు చెయ్యలేని హామీలు ఇవ్వడం సులభమే కానీ, వాటిని అమలు చెయ్యడం కష్టమన్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కూడా గుర్తిస్తోంది. ఎన్నికల ముందు ఎన్నెన్నో చెబుతారు. వాటిని అమలు చెయ్యడం ఎప్పటికీ సాధ్యం కాదని వారికి కూడా తెలుసు" అంటూ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకొని విమర్శలు కురిపించారు.

# యూనివర్సిటీల్లో నూరు శాతం

## ప్రక్షాళన షురూ సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



ఉన్నత విద్యా మండలిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర యూనివర్సిటీలను నూటికి నూరు శాతం ప్రక్షాళన చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను మెరుగుపరచడం, విద్యా ప్రమాణాలను పెంచడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని యూనివర్సిటీ వీసీలతో సమావేశం నిర్వహించారు. గడిచిన పదేళ్లలో ఉన్నత విద్యా వ్యవస్థను పునరుద్ధరించడం అవసరం అని పేర్కొన్నారు. ఈ మేరకు కొత్తగా నియమితులైన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకృష్ణా రెడ్డితోపాటు అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్లను జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు.చాన్సలర్ పోస్టులకు ఎటువంటి ప్రభావం లేకుండా, మెరిట్, సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపికలు జరిపినట్లు సీఎం స్పష్టం చేశారు. చైర్మన్, వీసీలకు ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. గతంలో విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన వీసీల మాదిరిగా, నేటి వీసీలు కూడా విద్యారంగంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. యూనివర్సిటీల గౌరవాన్ని పెంచే దిశగా ప్రక్షాళన చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.యూనివర్సిటీల ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయాలని, అవసరమైతే కన్సల్టెన్సీల సేవలు పొందాలని సూచించారు. వర్సిటీలకు ఉన్న నాణ్యతా ప్రమాణాలను పెంచే చర్యలను చేపట్టాలని సలహా ఇచ్చారు. వీసీలకు స్వేచ్ఛగా పని చేసే అవకాశం ఉంటుందని, ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతుందని చెప్పారు. అయితే, తప్పు జరిగితే తగిన చర్యలు తీసుకునే బాధ్యతను సైతం వీసీలపై ఉంచారు.ముఖ్యంగా యూనివర్సిటీలలో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, అలాంటి విద్యార్థులను గుర్తించి కౌన్సెలింగ్ ద్వారా సదుపాయం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. యూనివర్సిటీలను నూతన దిశగా తీసుకెళ్లడం ద్వారా విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడానికి పునాదులు వేయాలని విసిలకు సూచించారు సీఎం.

# రుషికొండ భవనాల వినియోగం చంద్రబాబు సంచలన నిర్ణయం




విశాఖ పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు సీఎం చంద్రబాబు. వైసిపి ప్రభుత్వం విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ విశాఖపట్నం ప్రజలు కనీస స్థాయిలో కూడా ఆహ్వానించలేదు.ఉత్తరాంధ్ర ప్రజలు సైతం స్వాగతించలేదు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో విశాఖ కేంద్రంగా చాలా రకాల పరిణామాలు జరిగాయి. కొన్ని నిర్ణయాలు సైతం వైసీపీ సర్కార్ తీసుకోలేక పోయింది.ఇటువంటి తరుణంలో చంద్రబాబు కీలక నిర్ణయాలకు సిద్ధమయ్యారు.ఉత్తరాంధ్ర పర్యటనకు నిన్న సీఎం చంద్రబాబు వచ్చిన సంగతి తెలిసిందే.శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం లోని ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్లపథకానికి శ్రీకారం చుట్టారు చంద్రబాబు.ఈరోజు రోడ్ల అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక ప్రణాళికను విజయనగరంలో ప్రారంభించాల్సి ఉంది.కానీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో విజయనగరం పర్యటన రద్దు అయ్యింది.ఈ తరుణంలో నేడు విశాఖలో చంద్రబాబు పర్యటించనున్నారు. మెట్రో కారిడార్ తో పాటుగా ఐటీ ప్రాజెక్టులు, పలు సంస్థల ఏర్పాటు పైన అధికారులతో సమీక్షించనున్నారు. పనిలో పనిగా రుషికొండ భవనాలను చంద్రబాబు సందర్శిస్తారని సమాచారం. ఈ భవనాల నిర్వహణ భారం పెరుగుతున్న సమయంలో.. వినియోగంపై ఏదో ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు విశాఖపట్నంలో కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది.

### కీలక శాఖలపై సమీక్ష

విశాఖ జిల్లా తో పాటు నగరానికి సంబంధించి కీలక శాఖలపై సమీక్ష జరపనున్నారు చంద్రబాబు. జీవీఎంసీ, విఎంఆర్డీఏ, రెవెన్యూ, భోగాపురం విమానాశ్రయం ప్రధాన అంశాలుగా చేర్చారు. ఇవే కాకుండా మొత్తం 40 శాఖల నుంచి సంక్షిప్త నివేదికల కోరారు. ఐటీ పర్యాటకం, రహదారుల నిర్మాణం తదితర అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. రిషి కొండపై జగన్ సర్కార్ 500 కోట్లతో నిర్మించిన భవనాలను సైతం పరిశీలించే ఛాన్స్ కనిపిస్తోంది. అందుకు తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు కూడా చేశారు. విశాఖ మెట్రో లైన్ గురించి ప్రభుత్వం ఇప్పటికే ప్రతిపాదనలు పంపింది. ఈ ప్రాజెక్టు పై సైతం చంద్రబాబు చర్చించే అవకాశం ఉంది.

### ఏదో ఒక నిర్ణయం తప్పనిసరి

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రుషికొండ భవనాలు ఎక్కువగా చర్చకు వచ్చాయి. రాజకీయంగా కూడా దుమారం చెలరేగింది. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ ఈ భవనాలను పరిశీలించారు. తాజాగా చంద్రబాబు పరిశీలించనున్నారు. వీటి నిర్వహణ, వినియోగం పై ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం అయితే కనిపిస్తోంది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన వాటి నిర్వహణకు రోజు వారి ఖర్చు లక్ష రూపాయలు దాటుతోందని ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారు. ఓ 100 మంది వరకు సిబ్బంది కూడా పనిచేస్తున్నారు. దీంతో వీటిని ఎలా నిర్వహించాలి అనేది ఇప్పటికే ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే చంద్రబాబు తన నిర్ణయాన్ని ప్రకటిస్తారా? లేకుంటేఅధికారుల నుంచి నివేదిక తీసుకుంటారా? అన్నది మాత్రం

# ఆడబిడ్డల జోలికొస్తే అదే చివరి రోజు

సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం అనకాపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా అత్యాచార ఘటనలపై స్పందించిన చంద్రబాబు.. నిందితులకు అదే చివరి రోజు అవుతుంది.. ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. చిన్న పిల్లలపై అత్యాచారాలు చేస్తున్నారంటే వీళ్లు మనుషులేనా? అని ప్రశ్నించారు సీఎం చంద్రబాబు. గంజాయి, మద్యం వల్లే ఇలాంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయి.. ఇద్దరు, ముగ్గురిని నడిరోడ్డుపై ఉరితీస్తేనే అలాంటివాళ్లు దారికొస్తారన్నారు. ఆడపిల్ల అంటే విలాస వస్తువు కాదు. ఎవరైనా ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరిరోజు అవుతుందని నేరస్తులను హెచ్చరించారు. మామూలుగా వదిలిపెడితే కంట్రోల్ లోకి రారని.. ఒళ్లు వణికెటట్లు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి నేరస్థులకు అదే చివరి రోజు కావాలి.. అదే చీకటి రోజు కావాలంటూ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానంటూ పేర్కొన్నారు. ఇదే తన హెచ్చరిక అని.. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరించారు. ఆడపిల్లలు విలాస వస్తువులు కాదని.. ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని.. అలాంటి నేరస్తులను వెంటనే వారిని గుర్తించి మక్కెలు విరగ్గొట్టేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. చట్టాలను సైతం కఠినతరం చేశామని.. వెంటనే శిక్షలు పడేలా చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రోడ్లకు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చంద్రబాబు సర్కార్ చేపట్టింది. వెన్నెలపాలెంలో రోడ్ల మరమ్మత్తుల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్వయంగా పారపట్టి గుంతల్లో మట్టి పోశారు సీఎం చంద్రబాబు. రాష్ట్రవ్యాప్తంగా గోతులు పడిన రహదారులకు సంక్రాంతి నాటికి మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం 350 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో పాటు మరో రూ.220 కోట్ల మేర రాష్ట్ర విపత్తుల నిధి నుంచి కూడా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది.

# కేంద్రం లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోండి..



కేటీఆర్

హైదరాబాద్: కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపదలోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశు సంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు.తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో కళ్లెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు.

# మూడేళ్ల బాలికపై అత్యాచారం, హత్య

విచారం వ్యక్తం చేసిన చంద్రబాబు



తిరుపతి) జిల్లా వడమాలపేటలో మూడేళ్ల బాలికపై త్యాచారం జరిగింది. వరుసకు మామ అయ్యే యువకుడు బాలికకు చాకెట్లు ఆశచూపి దారుణానికి పాల్పడ్డాడు. నిన్న సాయంత్రం గ్రామంలోని స్కూల్ సమీపంలోకి తీసుకెళ్లి ఆ చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి ఆమెను చంపివేశాడు.తమ కూతురు కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో పోలీసులువిచారణ ప్రారంభించారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు శనివారం వెల్లడించారు. క్లూస్‌ను సేకరించి నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. బాలిక మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించామని వెల్లడించారు. కేసును ఫాస్ట్ ట్రాక్‌కోర్టులో గాని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.కాగా ఈ ఘటనపై సీఎం చంద్రబాబు , హోం మంత్రి అనిత ) స్పందించారు. ఈ సందర్భంగా ఘటనపై వారు విచారం వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, చిన్నారి కుటుంబానికి రూ. 10 లక్షలు అందజేయాలని కలెక్టర్‌ను సీఎం ఆదేశించారు.